

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అభివృద్ధి దిశలో నడిపించాలి

• ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 16: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి దిశలో నడిపిస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం అలం పుల్ చౌరస్తాలోని క్యాంప్ కార్యాలయంలో అలంపూర్, అయిజ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజన్న, మక్తర్, షబ్బీర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, నవంబర్ 16 : గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెం డెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో శనివారం సమా ేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షను విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఉదయం 8:30 నుంచి 9:30 గంటల వరకు అనుమతించాలని, మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు కేంద్రంలోకి అనుమతించాలని అనంతరం గేట్లు మూసివేయాని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరిండెంట్‌లకు సూచించారు. పరీక్షా హాల్‌లోకి అభ్యర్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపు కార్డు తప్పా మరే వస్తువులు అనుమతించరాదని ఆదేశించారు. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలో 8,312 మంది అభ్యర్థులు గానూ 31 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో గ్రూప్-3 పరీక్షా ప్రాంతీయ సమన్వయకర్త రాంనరేశ్‌యాదవ్, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

• ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, నవంబర్ 16 : గ్రూప్-3 కేంద్రాల వద్ద జిల్లాలో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తోట శ్రీనివాస రావు శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 22 పరీక్షా కేంద్రాలు, ఎర్రవల్లి చౌరస్తాలో 3 పరీక్షా కేంద్రాలు మొత్తం 25 కేంద్రాల వద్ద 170 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8,570మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అందుకు సంబంధించి 5 రూట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9:30 గంటల లోపు, అలాగే మధ్యాహ్నం అయితే 2:30 గంటల లోగా హాజరుకావాలని సూచించారు. పరీక్షా కేంద్రం నుంచి 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పరీక్షను దృష్టిలో ఉంచుకొని శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో పరీక్షా కేంద్రాల వద్ద ఉండే పోలీస్ సిబ్బందికి డీఎస్పీ సత్యనారాయణ అవగాహన కల్పించారు. కేంద్రాల వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కేంద్రాల వద్ద ఏమైనా అవసరం ఉంటే తక్షణమే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

గ్రూప్-3 నిర్వహణపై అవగాహన

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 16: పదోపటాలంలోని సాయుధవైతన్య పాఠశాలలో గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయుధవైతన్య పాఠశాల హెచ్ఎం షాషావలి, ఎంపీడీవో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఆంజనేయులు, పర్య వేక్షకుడు భానుప్ర మోల్ ఆధ్వర్యంలో సాయుధవైతన్య పాఠశాల ఇన్విజిలేటర్లకు గ్రూప్-3 పరీక్షా నిర్వహణ, విధి, విధానాలపై అవగాహన కల్పించారు. సాయుధవైతన్య పాఠశాలలో మొత్తం 456 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు.

మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

• న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కవితాదేవి

అయిజ, నవంబర్ 16: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జడ్జి, లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కేజీబీవీలో విద్యార్థినులకు బాల్య వివాహాలు, చట్టాలు, విద్య తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలల హక్కులను హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. బడీడు పిల్లలు బడిలో ఉండాలన్నారు. విద్యతో మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందని, ఆ దిశగా ప్రతిఒక్కరూ మహిళల విద్యకై పాటుపడాలన్నారు. బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. బాలికలను వేధిం పుకు గురిచేస్తే లీగల్ సెల్ అథారిటీలో ఫిర్యాదు చేస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రముఖ సినీ డైరెక్టర్ ఎన్ శంకర్ వివాహ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని చింతకుంట విష్ణు అందజేసిన పుస్తకాలను జడ్జి విద్యార్థినులకు అందజేశారు. షార్ట్ ఫిలిం డైరెక్టర్ శేషు తెర కెక్కిస్తున్న లఘుచిత్రం ఉరి పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జడ్జి రాజేందర్, చైల్డ్ వేల్ఫేర్ కమిటీ సభ్యురాలు జయ భారతి, రవి, శేషన్‌గౌడ్, ఎస్‌వో చెన్నబస్సమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Amarchintha Village కి చెందిన Kyama Bhaskar S/o Late Kyama Krishnaiah, aged 48 years, Occ: Business, R/o H.No.2-15, Ravindranagar, Amarchintha Village and Mandal, Wanaparthy Dist. **Applicant / Borrower/ Property holder** నా క్షయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయియున్నరు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిని ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house plot total extent 266.66 Sq.yards, in Sy.No.509 situated within the limits of Atmakur Village & Mandal, Wanaparthy Dist. **Bounded by: East:** 20ft. road, **West:** 20ft road, **North:** 20 ft. road,**South:** Plot of others (Sy.No.508)

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 16 : విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టాలని, జిల్లాలోని కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల నుంచి విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ సీట్లు సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలు, బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఆయా విద్యాలయాలు, పాఠశాలల నుంచి 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత వివరాలను పరి శీంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలోని కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్న ఏ ఒక్క విద్యార్థి పదో తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ కాకుండా డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాలన్నారు. గతేడాది ఫలి తాల ఆధారంగా చేసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు, అందుకు గల కారణాలు ఏంటి, ఇప్పుడు ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో తెలుసుకొని డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. చురు క్షై విద్యార్థుల జాబితా తయారు చేసి వారిని ఐఐటీ, ఎన్ఐటీ, ఉస్మానియా మెడికల్ క్యాంపస్‌లను సందర్శించి స్ఫూర్తి పొందేందుకు కార్యాచరణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదే శించారు. ప్రభుత్వ విద్యాల యాల్లో చదివిన వనపర్తి విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ఉస్మానియా మెడికల్ క్యాంపస్‌లో సీటు పొందేవిధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. డాక్టర్లు, అదనపు కలెక్టర్, తాను సైతం వచ్చి విద్యార్థులతో మాట్లాడి వారిలో స్ఫూర్తి నింపడానికి ప్రతి శుక్రవారం ఒక గంట సమయం షెషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వార్షిక పరీక్షలు మార్చిలో ఉంటాయని అనంతరం ఏప్రిల్ నుంచి వివిధ కళాశాలల్లో చేరికకు పోటీ పరీక్షలు ఉంటాయని అందుకని ఇప్పుడు చాలా విలువైన సమయమని ఈ సమయాన్ని ఇప్పటి నుంచే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజులు, జీసీడీవో శుభలక్ష్మీ, కేజీబీ వీ ఎస్ వోలు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

• ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 16 : గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రావుల గిరి ధర్ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 31 కేంద్రాలకు గానూ 8,312 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని, వనపర్తి టౌన్‌లో 20 పరీక్షా కేంద్రాలు, రూరల్‌లో 4 కేంద్రాలు, కొత్తకోటలో 6 కేంద్రాలు, గోపాల్‌పేటలో ఒక్క పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో మొత్తం 31కేంద్రాల వద్ద సుమారుగా 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి తీసుకరాకూడదని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని ఎస్పీ కోరారు.

గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ తనిఖీ

గోపాల్‌పేట, నవంబర్ 16 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఎస్పీ రావుల గిరి ధర్ తనిఖీ చేశారు.

గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

స్టేషన్‌లో రికార్డులు, పరిసరాలు, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూంను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెండిం గ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్సై నరేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులపై అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. చట్టాలను పోలీసులు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలను అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించేటట్లు సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జీలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ కుగ్రామాల్లో పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

మాజీ సైనికుడికి నివాళులర్పించిన ఎస్పీ

గోపాల్‌పేట, నవంబర్ 16 : మండలంలోని పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సైనికుడు వర్నె ఆంజనేయులు (60) అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు ఎస్పీ రావుల గిరిధర్ హాజరై, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ వెంట సీఐ నరేశ్, ఎస్సై నరే శ్‌కుమార్ ఉన్నారు. మృతుడికి భార్య అలివేల, ఇద్దరు కుమార్తె ఉన్నారు.

ఆటోనుంచి కిందపడి వ్యక్తి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 16 : ప్రమాదవశాత్తు ఆటో నుంచి కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. షాబాద్‌కు చెందిన నాగన్న(86)శనివారం ఎర్రవల్లి నుంచి స్వగ్రామానికి ఆటోలో వెనుకసీటులో కూర్చొని వెళ్తున్నాడు. మునగాల స్టేజీ వద్ద కిందపడి తలకు తీవ్ర గాయమైంది. గద్వాల దవాఖానకు తరలిస్తుండ గా మార్గమధ్యంలో మృతిచెందాడు. కొడుకు రాముడు ఫి ర్యాదు మేర కు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మరోఘటనలో గుర్తుతెలియని వ్యక్తి..

ప్రమాదవ శాత్తు కిందపడి గుర్తుతెలియనివ్యక్తి మృతిచెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. శనివారం గుర్తుతెలియని వ్యక్తి హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళ్తుండగా.. మార్గమధ్యంలో ఇటిక్యాల స్టేజీ వద్ద బస్సునుంచి కాళకృత్యాలకు కిందకు దిగాడు. కాళకృత్యాలకు తీర్చుకునే సమయంలో కిందపడి మృతిచెందాడు. మృతుడి వివరాలు తెలిస్తే ఇటిక్యాల పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

వ్యక్తికి రిమాండ్

గద్వాల అర్బన్, నవంబర్ 16 : ఉద్యోగులు ఇప్పిస్తానని నమ్మబలికి అమాయక జనాలతో డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని ఆరెస్టు చేసిన ఘటన గద్వాల మండలంలో చోటు చేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం మండలంలోని వెంకంపేట గ్రామానికి చెందిన యువరాజ్ అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుంచి లక్షల రూపాయాలు వసూలు చేశాడు. ఎంతకూ ఉద్యోగం రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినా ఇవ్వకపోవడంతో బాధితులు మోసపోయామని గ్రహించి గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో పదిరోజుల కిందట ఫిర్యాదు చేశారు. ఈ కరమంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా జడ్జి 14రో జులు రిమాండ్ విధిస్తూ ఆదేశించారు. జడ్జి ఆదేశాల మేరకు యువరా జ్‌ను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అర్హులకే ప్లాట్లు

గట్టు, నవంబర్ 16 : చిన్నోనిపల్లి పునరావాసంలో అర్హులకే ప్లాట్‌లు ఇస్తామని, ఇందులో అక్రమాలకు ఎలాంటి తావుండదని తాసీల్దార్ సరి తాణి చిన్నోనిపల్లి గౌడ కులస్తులకు స్పష్టం చేశారు. పునరావాసంలో నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్లను కబ్జా చేస్తున్నారని ఆరోపణలు రావడంతో పాటు ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చిన్నోనిపల్లి గౌడ కులస్తులు తాసీల్దార్‌ను శనివారం కలిశారు. అక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ నకిలీ పట్టాలతో ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తే, ఎంతటి వారినైనా ఊపేక్షించే ేదిని స్పష్టంచేశారు. ప్లాట్లను ఆక్రమించిన లబ్ధిదారులతో ఆ ప్లాట్లకు సంబంధించిన పట్టాలు కచ్చితంగా ఉండాలన్నారు. నకిలీ పట్టాల నిగ్గు తేలుస్తామని చెప్పారు. ప్లాట్లకు సంబంధించి ఘర్షణ చేటుచేసుకున్న క్రమంలో తాసీల్దార్ సరితారాణి ఎస్సై కేటీ మల్లేశ్‌తో మాట్లాడారు.

ఆర్గనైజర్ మోసం.. రైతు పాలిట శాపం

మల్దకల్, నవంబర్ 16 : ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన తర్వాత ఆర్గనైజర్ల చేతిలో పెట్టగా.. విత్తనాలు ఫెయిల్ అయ్యాయని చెప్పడంతో రైతులు ఆందోళన చెందాడు. వివరాలిలా.. మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రైతు గోవిందర్, సమీప బంధువు, సద్ద లోనిపల్లికి చెందిన ఆర్గనైజర్ నర్సిం హులు వద్ద 2023-24 వేద సీడ్ విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాడు. అయితే విత్తనాలు ఆర్గనైజర్‌కు వచ్చాక వాటి రిజల్ట్ ఫెయిల్ అని రావడంతో సదరు రైతు ఆవేదన చెందాడు. ఫెయిల్ అయిన వారి వివరాలను వ్యవసాయ శాఖ వద్ద ఉన్న జాబితాలో పరి శీంచగా.. తన పేరు లేకపోవడంతో అవాక్కయ్యాడు. ఇదంతా ఆర్గనైజర్ కుట్రలో భాగమని వాపోయాడు. ఇలాంటి ఆర్గనైజర్‌పై వ్యవశాయ శాఖ, కంపెనీలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈవార్త సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది.

రైతు గోవిందు

కొబ్బరికాయలు కొట్టారు..కొనుగోలు మరిచారు

• ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరుపై బీఆర్ఎస్ నేతల ఆరోపణ

పెబ్బేరు, నవంబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొను గోలు కేంద్రాలను కొబ్బరికాయలు కొట్టి అట్టహాసంగా ప్రారంభించి..కొనుగోళ్లను మాత్రం ఇంత వరకు ప్రారంభించలేదని పెబ్బేరు మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం వారు మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కేంద్రాలను ఏర్పాటు చేసి 20 రోజులవుతున్నా ఇప్పటివరకు గింజ ధాన్యం కూడా కొనకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, పట్టణ పార్టీ అధ్య క్షుడు దిలీప్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వంపై నమ్మకంతో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రేయింబవళ్లు కాపలా కాస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో రైతుకు ఏ ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరపడమే గాక, రైతు ఉన్నతికి ఎన్నో పథకాలను అమలు చేసినట్లు

పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

వారు గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా ఆర్భాటంగా కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లలో విఫలమైందని వారు విమర్శించారు. తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైతులకు డబ్బులు చెల్లించాలని, కాంగ్రెస్ ప్రకటించిన రూ.500 బోనస్‌ను అందజే యాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు పెద్దింటి వెంకటేశ్, విశ్వరూపం, సాయినాథ్, ఎల్లారెడ్డి, రమేష్, మధు, వీవీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు తప్పదు

• మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

ఆత్మకూర్, నవంబర్ 16: తెలంగాణలో ఏడాది కాలంగా కొనసాగుతున్న అబద్దాల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగుచేందారని, త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై సొంత పార్టీ నేతలతో కలిసి ప్రజలు తిరుగు బాటు చేస్తారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మండలంలోని మూలమాళ్ల గ్రామంలో దేశాయ్ పద్మజారెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సొంత స్థలంలో , సొంత నిధులతో క్రీడామైదానం నిర్మించగా, ఎంపీ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని శని వారం ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కులుస్తూ కొత్త నాటకం ఆడుతున్నాడని ఆరోపించారు. ఇప్పుడు మహారాష్ట్రలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం కోసం వెళ్లిన సీఎం ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతూ తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హమీలన్నింటిని అమలు చేశామని పచ్చి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు ఉన్నారు.

అక్షరాస్యత సాధనకు కృషిచేయాలి

గట్టు, నవంబర్ 16 : అక్షరాస్యత సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎస్ఐఎల్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ జగదీశ్వర్‌గౌడ్ కోరారు. నవ భళత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండలంలోని జోగన్‌గట్టులో నిరక్షరాస్యులను గుర్తించడానికి ఇంటింటి సర్వేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా జగ డ్వీర్‌గౌడ్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ప్రతిఒక్కరూ అక్షరజ్ఞానం కలిగి ఉండాలన్నారు. సమాజంలో చదువుకున్న విలువ దేనికి లేదనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈ వోలు నల్లారెడ్డి, సురేశ్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంక ట్వేర్లు, రిసోర్స్‌పర్సన్ వెంక ట్రాములు, సీఆర్‌పీలు శ్రీధర్, రమేశ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత

పెద్దమందడి, నవంబర్ 16 : మండలంలోని బలిజపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన 2006-07 పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలకు ఇన్వర్టర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంజులత మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం అభినందనీయమని అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకట్, వరలక్ష్మి, అలేఖ్య, నర్సింహ, పర్వతాలు, నర్సింగ్ నాయక్, రవికిరణ్, నరేశ్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దత్తతపై అవగాహన ఉండాలి

గోపాల్‌పేట, నవంబర్ 16 : చట్టబద్ద దత్తతపై అవగాహన కలిగి ఉండాలని బాలల సంరక్షణ అధికారి సురేందర్ అన్నారు. మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో శనివారం చట్టబద్ద దత్తత విధానం, బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ దత్తత తీసుకోవడం నేర మని, అందుకు మూడేండ్ల జైలు, లక్షా జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎం. ఎం ఎస్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ అవార్డు పొందిన వనపర్తి మహిళా

వనపర్తి టౌన్, నవంబర్ 16 : వనపర్తి జిల్లాకు చెందిన నారాయణదాస్ జ్యోతి రమణ విశ్వకర్మ లీడర్ అవార్డును పొందారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడి టోరియంలో 2024 లీడర్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ఎంపీ ఈటల రాజేందర్, తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి, ఆచారి, ఎంపీ మల్లురవిలు హాజరై అందజేశారు. ఈ నెల 13న ఈ అవార్డును ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని , అవార్డు మరింత బాధ్యతను పెంచిందని ఆమె చెప్పారు.

విద్యార్